ఆంధ్రజ్యోతి ****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 2 జనవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 | కనిష్ఠం 18.0

● కొత్త ఏడాది శుభం కలగాలని


నల్లగొండ రామాలయంలో..


నల్లగొండ చర్చిలో..


భువనగిరి ఖిల్లాపై..

నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి జిల్లాలోని అన్ని కులాలు, మతాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. హిందువులు ఆలయాల్లో పూజల్లో పాల్గొని కొత్త ఏడాదిలో అంతా శుభం కలగాలని దేవుడిని వేడుకున్నారు. క్రైస్తవులు మంగళవారం అర్ధరాత్రి నుంచే ఏసు ప్రార్థనలు, దేవుడి గీతాలు ఆలపిస్తూ గడిపారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ముస్లింలు కొందరు పలు పర్యాటక ప్రాంతాలు, పార్కులకు కుటుంబ సమేతంగా వెళ్లి ఆనందంగా గడిపారు.


నల్లగొండలో డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మద్యం మత్తులో.. ప్రమాదాలకు చెక్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం మత్తులో ప్రమాదాలకు చెక్‌పడింది. న్యూ ఇయర్ పేరుతో న్యూసెన్స్ సృష్టించే మందుబాబులకు కట్టడిపడింది. ఈ ఏడాది వేడుకల సందర్భంగా ఒక్కప్రమాదమూ జరగొద్దని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవద్దనే లక్ష్యంతో 'యాక్సిడెంట్‌ఫ్రీ-ఇన్సిడెంట్‌ఫ్రీ' నినాదంతో మూడురోజుల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యాయి. జిల్లాలో సోమవారం ఆపరేషన్ చబూత్ర, మంగళ, బుధవారాలు డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

– (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)

జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 31న రాత్రి 10 గంటల తర్వాత డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించి సీరియస్‌గా వ్యవహరించారు. ముందస్తుగానే విస్తృతంగా ప్రచారం సాగించడంతో స్వచ్ఛందంగా చాలా మంది 10గంటలకే ఇళ్లకు చేరగా, ఆ తర్వాత జిల్లా కేంద్రంతో పాటు, ప్రధాన పట్టణాలు, రహదారులపై డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించి ప్రమాదాలు, న్యూసెన్స్ ఘటనలు జరగకుండా నిరోధించారు.

ముందస్తుగానే కట్టడికి ప్రణాళిక

జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక్క అవాంచనీయ ఘటన కూడా జరగవద్దనే సంకల్పంతో పోలీసులు ముందస్తు ప్రణాళిక రూపొందించి కట్టడి చర్యలు చేపట్టారు. ప్రధానంగా అల్లర్లు సృష్టించే ఆకతాయిలు, రాత్రివేళ మద్యం మితిమీరి సేవించి ప్రమాదాలకు కారణమవుతున్న వారిని కట్టడి చేయాలని నిర్ణయించారు. 29వ తేదీ నుంచే అందుకోసం రంగంలోకి దిగారు. రాత్రి 10గంటల తర్వాత విస్తృతస్థాయిలో డ్రంకెన్ డ్రైవ్, వాహనాల తనిఖీలు ఆపరేషన్ చబూత్ర నిర్వహించారు. 29, 30 తేదీల్లో ఆపరేషన్ చబూత్ర నిర్వహించడంతో పాటు డ్రెంకన్‌డ్రైవ్ చేపట్టారు. అందులో 250 మందికి పైగా యువకులు పట్టుబడ్డారు. 128 డీడీ కేసులు, 62 పెట్టీ కేసులు నమోదయ్యాయి. 100కు పైగా వాహనాలు సీజ్ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై 481 చలాన్లు విధించారు. డీడీ కేసుల్లో 97 మందిని కోర్టులో హాజరుపరచగా, రూ.1.19లక్షల జరిమానా, పెట్టీ కేసుల్లో 54 మందిని హాజరుపరచగా, రూ.56వేల జరిమానా, చలాన్ల ద్వారా రూ.3,51,665 జరిమానా విధించారు. పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్నీఫర్‌డాగ్ ద్వారా నార్కోటిక్స్ బృందం తనిఖీలు నిర్వహించారు.

31న విస్తృతంగా వాహన తనిఖీలు

ఈ ఏడాది డిసెంబరు 31న న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదం గానీ, ఒక్క న్యూసెన్స్ ఘటన గానీ, ఆకతాయిల అల్లర్లు గానీ నమోదు కావద్దనే సంకల్పంతో రంగంలోకి దిగిన పోలీసులు సక్సెస్ అయ్యారు. మూడు రోజుల ముందు నుంచే ఆపరేషన్ చబూత్ర, రాత్రి 10గంటల తర్వాత వాహనాల తనిఖీలు, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. దీంతో చాలా వరకు యువత రాత్రి తొందరగా ఇళ్లకు వెళ్లాలనే ఆలోచనతో వ్యవహరించారు.

రెస్టారెంట్లు, బార్లు, సిట్టింగుల వద్ద సైతం రాత్రి 10 తర్వాత మద్యం తాగడాన్ని ఆపేశారు. కాలనీల్లో, గ్రామాల్లో, రోడ్ల వెంబడి సమయం మించిన తరువాత మద్యం వాసన లేకుండా చూశారు. ఆతర్వాత కఠినంగా పట్టణాల్లోని ప్రధాన కేంద్రాల వద్ద, రోడ్లపై వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. దీంతో పోలీస్‌శాఖ లక్ష్యం విజయవంతమైంది. డిసెంబరు 31న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 246 మంది పట్టుబడ్డారు. వీరందరినీ 2వ తేదీన కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు ప్రకటించారు.



ప్రశాంతంగా వేడుకలు సంతోషదాయకం

జిల్లాలో ఈ ఏడాది వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కావద్దని, మద్యం కారణంగా ప్రమాదా లు జరగకుండా నిరోధించాలనే లక్ష్యంతో మేం చేపట్టిన కార్యాచరణ విజయవంతం కావడం ఆనందం కలిగించింది. జిల్లాలో ఒక్క ఘటన, ఒక్క ప్రమాదమూ నమోదు కాలేదు. దీనికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. మూడురోజుల నుంచి ఈ లక్ష్యం కోసం పనిచేసిన డీఎస్పీలు, సీఐలు, పోలీసు సిబ్బందికి అభినందనలు. ఇదే క్రమశిక్షణతో యువత కుటుంబాలతో గడుపుతూ, వారి జీవిత లక్ష్యాలు సాధించాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షిస్తున్నాం.



– శరత్‌చంద్రపవార్, ఎస్పీ

కిక్కే కిక్కు!

రామగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా మద్యం ప్రియులు రూ.12 కోట్ల మద్యం లాగించేశారు. జిల్లాలో చండూరు, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ, నకిరేకల్, నాంపల్లి మొత్తం ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 155 వైన్స్‌లు ఉన్నాయి. ఈ వైన్స్‌లో డిసెంబరు 31న రూ.12.95 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. సాధారణ రోజుల్లో ప్రతీ రోజు రూ.5కోట్ల మేర మద్యం విక్రయాలు జరుగుతుండగా, డిసెంబరు 31 అదనంగా రూ.7.95కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 2022 డిసెంబరు 31న రూ.19.7కోట్లు, 2023 డిసెంబరులో రూ.16.7కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే కొంత ఆదాయం తగ్గింది.



చెర్వుగట్టును దర్శించుకున్న కలెక్టర్ దంపతులు


చెర్వుగట్టులో రామలింగేశ్వరుడి సన్నిధిలో పూజల్లో పాల్గొన్న కలెక్టర్ ఇలాత్రిపాఠి కుటుంబ సభ్యులు

నార్కట్‌పల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని కలెక్టర్ ఇలాత్రిపాఠి దంపతులు బుధవారం దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయం మూలవిరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ కుటుంబ సభ్యులకు అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఈవో సిరికొండ నవీన్‌కుమార్ వారికి శాలువాలు కప్పి సత్కరించారు. చెర్వుగట్టు క్షేత్ర మహత్యాన్ని వారికి అర్చకులు వివరించారు. అనంతరం గుట్టపై ఇతర ఉపాలయాలను వారు దర్శించుకున్నారు. అదేవిధంగా జిల్లా సబ్ జడ్జి దీప్తి, సీనియర్ సివిల్ జడ్జి తేజ్‌కార్తీక్ సైతం చెర్వుగట్టు క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు


డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణిని సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈ నెల 31వతేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎన్.వాణి తెలిపారు. బుధవారం నల్లగొండలో రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి ఆధ్వర్యంలో డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతం కంటే 0.02 శాతం ప్రమాదాలు తగ్గించామన్నారు. డ్రైవర్లందరికీ ఎప్పటికప్పుడు అవగాహన తరగతులు నిర్వహిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్‌పై మెళకువలు నేర్పించడం వల్లే ప్రమాదాలు నివారించగలిగామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, ఎంవీఐలు లావణ్య, కొండయ్య, మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

23వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష

ఉద్యోగుల సమ్మె


చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్యతేజ్ సంఘీభాం తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, కార్యదర్శి సావిత్రి, పుష్పలత, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ములుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, ఎర్రమల్ల నాగయ్య, సాయిలు, వెంకట్, చంద్రపాక నాగరాజు, రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, చౌడోజు శ్రీధర్, సుజాత, వసంత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి బదిలీ

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా పంచాయతీ అధికారి మురళిబదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి పంచాయతీ అధికారి వెంకయ్య రానున్నారు. డీపీవోమురళి పనితీరుపై కొన్ని రోజులుగా కలెక్టర్ అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. గ్రామాల్లో పర్యటించకపోవడం, అభివృద్ధి పనులను పర్యవేక్షించడం, పనిచేయని కార్యదర్శులపై చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేయడం తదితర కారణాలతో బదిలీవేటు పడినట్టు తెలుస్తోంది.

'అతి' సర్వత్రా వర్జయేత్!

'అతి వేగం ప్రమాదకరం. ఇది ఒక్క వాహన విషయంలోనే కాదు, దేనిలోనైనా అవసరమైనంత మేర నడుచుకుంటే ఎదుటివారికి, మనకు సమస్యలు ఉండవు. కొంతమంది అత్యుత్సాహం ప్రదర్శించి విమర్శల పాలవుతారు. ప్రమాదాల్లో చిక్కుకుంటారు. 'అతి' అనేది మనిషి ప్రవర్తనకే పరిమితమైన అంశం కాదు. మన రోజువారీ అలవాట్లు, జీవిత ప్రయాణంపైనా ప్రభావం చూపుతుంది. దీంతో మున్ముందు అనేక సమస్యలూ తలెత్తే అవకాశం ఉంది. మన జీవనయానంలో తెలియకుండానే చేసే కొన్ని 'అతి' పనులను సరిదిద్దుకుందాం. సమస్యలే లేకుండా జీవిద్దాం.'

(ఆంధ్రజ్యోతి-భూదాన్‌పోచంపల్లి)

ఎన్ని నీళ్లు తాగితే అంత మంచిది అన్న ఆలోచనలో చాలామంది దాహం వేయకపోయినా పొట్ట నిండేవరకు నీళ్లు తాగుతూనే ఉంటారు. ఇది ప్రమాదకరమని కొన్ని పరిశోధనలు తెలుపుతున్నాయి. అదేపనిగా బలవంతంగా నీళ్లు తాగితే రక్తంలో లవణాల గాఢత తగ్గడంతో పాటు మెదడు మీద ప్రభావం చూపుతుందని, దీంతో అతి దాహం అనే ఒకరకమైన మానసిక వ్యాధికి గురయ్యే అవకాశం ఉందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. శరీరానికి ఎన్ని నీళ్లు అవసరమో మెదడుకు తెలుసు. దాని ప్రకారమే దాహం వేసినంత మేరకే తాగాలి. ఖాళీ కడుపుతో ఎక్కువగా నీళ్లు తాగినా కడుపులో తిప్పుతూ వాంతులయ్యే అవకాశం ఉంది. అవసరం లేకున్నా బలవంతంగా నీటిని తాగితే మొదటికే మోసం వచ్చే పరిస్థితులున్నాయి.

నిద్రతో అస్తవ్యస్తం

ఆయా వయసులను బట్టి సాధారణంగా 7 నుంచి 9 గంటల నిద్ర సరిపోతుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. 'అతి' నిద్ర చేటును తెస్తుంది. ఏకాగ్రతను, చురుకుదనాన్ని, నైపుణ్యాన్ని మందగించేలా చేస్తుంది. కొంతమంది వారాంతంలో సెలవులను అధికంగా నిద్రపోవడానికి కేటాయిస్తుంటారు. దీంతో శరీరంలోని జీవ గడియారం లెక్కను అస్తవ్యస్తం చేస్తుంది. దీని ప్రభావం మిగతా రోజుల్లో సమయానికి మెలకువ రావడాన్ని దెబ్బతీస్తుంది.

వేగంతో కుటుంబాలు చిన్నాభిన్నం

కాలానుగుణంగా వేగం అవసరమైనప్పటికీ శ్రుతిమించితే అనర్థదాయకమే. అతివేగం వల్ల జరిగే సంఘటనలో మనకేకాక ఎదుటివారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ముందస్తు ప్రణాళిక, అనుకున్న సమయానికి చేరుకోవడానికి ఒకింత ముందుగానే బయలుదేరడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.



శృతిమించితే.. అలం'కారమే'!

అందంగా కనిపించాలనే అత్యుత్సాహంతో మార్కెట్లో దొరికే రకరకాల ఉత్పత్తులను వాడుతూ చాలామంది చర్మ సంబంధ రోగాల బారిన పడుతున్నారు. చర్మానికి సరిపోతుందో? లేదో? పరిశీలించకుండా వాడుతూ లేనిపోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. చాలా మంది సోషల్ మీడియాలోని ప్రకటనలకు ఆకర్షితులై ప్రాడక్ట్స్ వాడటం చాలా చేటు చేస్తుంది. వాటిని వైద్యుల సలహామేరకు వినియోగించాలి. పక్కవాళ్లు వాడుతున్నారని మనం వాడితే కుదరదు. అనవసరంగా చర్మవ్యాధులను కొనితెచ్చుకోవద్దని సలహా ఇస్తున్నారు.

అతిగా తిన్నా అనర్థమే..



అతిగా తినడం వల్ల అనర్థాలు అనేకం. పదార్థం నచ్చి, ఆకలి వేసి ఎక్కువగా తినడం వేరు. ఒక్కోసారి ఆకలి వేయకపోయినా బాగా తినేస్తుంటారు. ఏ కరం ఆహారమైనా అవసరానికి మించి తింటే ఆ మిగిలిన శక్తి అంతా కొవ్వు రూపంలో ఒంట్లో చేరి బరువు పెరిగిపోతుంటారు. శరీరానికి అవసరమైన నీరు అందనప్పుడు అతిగా తినే అవకాశం ఉంది. హోటళ్లలో, విందు భోజనాలలో పెద్దపెద్ద పళ్లాల్లో వడ్డిస్తుంటారు. దీంతో తెలియకుండానే ఎక్కువ తినేస్తుంటారు. భోజనం ముందు ఓ గ్లాసు నీటిని తాగడం వల్ల తెలియకుండానే అతిగా తినడాన్ని తగ్గించగలుగుతాం.

'కొని' ఇబ్బందులు తెచ్చుకోవడమే

కొంతమంది అవసరం ఉన్నా లేకపోయినా గొప్పకు పోతూ అధికంగా ఖర్చు చేస్తుంటారు. అందుకోసం అప్పులు చేస్తుంటారు. ప్రస్తుతం బాగానే ఉన్నా అప్పు తీర్చే సమయానికి డబ్బులు లేక హైరానా పడుతుంటారు. అందువల్ల ఎంతమేర అవసరమో అంతమేరకే ఖర్చు పెట్టాలి. డాబుకుపోయి లేనిపోని కష్టాలను కొని తెచ్చుకోకూడదు. ఎంత ఆదాయం ఉందో సరి చూసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయడమే ఉత్తమం. బ్రాండెడ్ వస్తువులకు అధిక డబ్బులు చెల్లించి తన స్థాయికి మించి వస్తువులు కొనుగోలు చేయడం ఆర్థిక ఇబ్బందులను కొని తెచ్చిపెడుతుంది.

సెల్‌ఫోన్‌తో జరభద్రం

అవసరం ఉన్నా లేకపోయినా సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వినికిడి సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఎక్కువగా సేపు మాట్లాడటం వల్ల రేడియేషన్ ప్రభావం మెదడుపై చూపుతోంది. కొంతమంది ఛార్జింగ్‌లో పెట్టి ఫోన్ మాట్లాడుతూ అవి పేలిపోయి మరణించారు. అవసరం మేరకే ఫోన్‌లో మాట్లాడటంతో వచ్చే ఇబ్బందులను అరికట్టవచ్చు.

సొంతవైద్యం మంచిది కాదు

తలనొప్పి, ఒంటినొప్పులు తదితర నొప్పులు తగ్గడంకోసం వైద్యుని సలహా తీసుకోకుండానే మందులు వాడుతుంటారు. ప్రస్తుతం నొప్పి తగ్గిందనిపించినా ఎక్కువగా వాడుతుంటే దాని ప్రభావం ఆరోగ్యంపై మున్ముందు చూపుతుంది. గుండె సంబంధిత జబ్బులు వచ్చేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. వైద్యులు. అందువల్ల వైద్యుడి సలహా మేరకే మందులు వాడడం మంచిది. కొందరు అతిగా మందులు వాడటంతో అనేక సమస్యలకు గురవుతున్నారు. ఇటీవల యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ మెడికల్ దుకాణదారుడు సొంత వైద్యం చేసుకుని అనారోగ్యంతో మృతి చెందాడు. అందుకే వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

సోషల్ మీడియా ప్రభావం అనంతం

ప్రస్తుతం సోషల్‌మీడియా సైట్లకి అలవాటుపడిన వాళ్లు వదిలించుకోలేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తరుచూ ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఇతర సామాజిక అనుసంధాన వేదికలను చూస్తుంటే అది మానసిక ప్రవర్తనలపై ప్రభావం చూపుతుందని ఓ అధ్యయనం పేర్కొంది. ప్రస్తుతం 28 శాతం మంది యువత ఆన్‌లైన్‌లోనే ఉంటున్నారు. దీంతో ఎక్కువగా మానసిక సమస్యలు, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడికి గురవడం, నిద్రలేమి తదితర తీవ్ర సమస్యల ప్రభావం అధికంగా ఉంటుంది. దేశంలో స్మార్ట్ ఫోన్ ఉన్నవారు సరాసరి రోజుకు 169 నిమిషాల పాటు దానితోనే గడుపుతున్నారని అంచనా. ఈ సామాజిక సైట్ల వినియోగంతో కొన్నిచోట్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే దీని ప్రభావం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.



విద్యుదాఘాతంతో వలస కూలీ దుర్మరణం

కనగల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : కొత్త సంవత్సరం తొలి రోజున విద్యుదాఘాతంతో వలస కూలీ దుర్మరణం పాలయ్యాడు. నల్లగొండ జిల్లా కనగల్ ఎస్‌ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషా రాష్ట్రానికి చెందిన వలస కూలీ బందన ఓరం(53) కొంతకాలంగా దర్వేశిపురం స్టేజీ వద్ద నల్లగొండ-దేవరకొండ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద వలస కూలీగా పనిచేస్తున్నాడు. కాగా బుధవారం ఉదయం బహిర్భూమి కోసం సమీపంలోని పంట భూములకు వెళ్తున్న క్రమంలో గోకు సైదులు అనే రైతు వ్యవసాయ భూమిలో తెగి కిందపడిన ఎల్‌టీ వైర్ ఓరం కాలుకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం తోటి కూలీలు, చుట్టుపక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఓరం అల్లుడు దిలీప్‌లక్రా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఇదిలా ఉండగా కొద్ది కాలంగా మండలంలో విద్యుత్ ప్రమాదాలు పరిపాటిగా మారాయి. ఇటీవల కుమ్మరిగూడెం గ్రామంలో విద్యుత్‌తీగలు తగిలి నవవధువు మృతి చెందింది. ఈ ఘటన మరువకముందే మరో ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎస్‌ఐ దాడి చేశాడని స్టేషన్ ఎదుట నిరసన



పోలీస్‌స్టేషన్ ఆవరణలో బాధితుడు రాము

నూతనకల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు కూర్చుని మిత్రులతో కలిసి మద్యం తాగుతున్న తనను నూతనకల్ ఎస్‌ఐ అకారణంగా స్టేషన్‌కు తీసుకువెళ్లి కొట్టారని యువకుడు ఆరోపించాడు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో ఈ సంఘటన జరిగింది. బాధితుడు, మండల కేంద్రానికి చెందిన కాటూరి రాము తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నూతనకల్‌కు చెందిన రాము కుటుంబసభ్యులు చర్చికి వెళ్లేందుకు సిద్ధంకాగా, ఇంటి ముందు మిత్రులతో కలిసి కూర్చుని మద్యం తాగుతున్నాడు. పెట్రోలింగ్ చేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి రాగా, రాముకు వారి మధ్య వాగ్వివాదం జరిగింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ మహేంద్రనాథ్ ఘటనా స్థలానికి వచ్చి తనను రక్షక్ వాహనంలో పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి 15నిమిషాల పాటు విచక్షణారహితంగా కొట్టారని తెలిపాడు. రాత్రి మొత్తం పోలీస్ స్టేషన్‌లోనే ఉంచి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని తెలిపాడు. కుటుంబ సభ్యులు స్టేషన్ వద్ద నిరసన వ్యక్తంచేసి, ఈ ఉదంతాన్ని సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేయడంతో సంఘటన వైరల్ అయింది. దీంతో సీఐ శ్రీనునాయక్ రామును స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. ఈ విషయమై ఎస్‌ఐ మహేంద్రనాథ్‌ను వివరణ కోరగా పెట్రోలింగ్‌కు వెళ్లిన ఇద్దరు కానిస్టేబుళ్లపై మద్యం దౌర్జన్యంగా వ్యవహరించాడన్నారు. కానిస్టేబుళ్ల ఫోన్ ద్వారా తనకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లిన తనపై కూడా దౌర్జన్యం చేశారన్నారు. దీంతో రామును పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లామని, అక్కడ కూడా రాము తనపై దౌర్జన్యంగా వ్యవహరించడంతో కానిస్టేబుళ్లు అతనిపై చేయిచేసుకున్నారని తెలిపారు.

సాగర్ ఎడమకాల్వలో ఇద్దరు యువకుల గల్లంతు




కార్తిక్‌మిశ్రా, విజయ్‌గోస్వామి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గల్లంతైన ఇద్దరు యువకులు దామరచర్ల మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువకులుగా పోలీసులు గుర్తించారు. రూరల్-2 ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయ్‌గోస్వామి(25). కార్తిక్ మిశ్రా(24) నూతన సంవత్సరం వేడుకలను సరదాగా గడిపేందుకు బుధవారం ఉదయం యాదాద్రి ప్లాంట్ నుంచి మరికొందరు స్నేహితులతో కలిసి బయటకువచ్చారు. అందులో భాగంగా సాయంత్రం ఐలాపురం వద్ద సరదాగా ఈత కొట్టేందుకు సాగర్ కాల్వలోకి దిగారు. నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఈదలేక నీట మునిగి స్నేహితులిద్దరు గల్లంతయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తోటి కార్మికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



శివరాం(ఫైల్)

రామన్నపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శ్రీనివాస్ ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు శివరాం(21) రెండేళ్లుగా దుబ్బాక గ్రామానికి చెందిన బత్తుల రమేష్ కోళ్ల ఫారంలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి కోళ్ల ఫారం యజమాని రమేష్, అతడి తండ్రి భిక్షమయ్య, బండారి రాములుతో కలిసి శివరాం మద్యం సేవించారు. రాత్రి 11 గంటల సమయంలో రాములును మునిపంపులలోని ఇంటి వద్ద దింపేందుకు బైక్‌పై శివరాం వెళ్లాడు. దీంతో తండ్రీ,కుమారుడు షెడ్‌లోనే పడుకున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రమేష్ లేచి కోళ్లకు నీళ్లు పోయాలని బయటికి వచ్చి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. దీంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడి మృతిపై అనుమానం ఉందని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి ..

గరిడేపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌ఐ చలికంటి నరేష్ తెలిపారు. కొంతకాలంగా ఓ వ్యక్తి భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో సుమారు 10 రోజుల క్రితం పడిపోగా స్థానికులు గుర్తించి 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఏరియా ఆసుపత్రిలో మరణించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 48 సంవత్సరాలు ఉంటాయని, ఆరు అడుగుల ఎత్తు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆనవాళ్లు తెలిసిన వారు 87126 86053 ఫోన్ నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

రాజ్యానాయక్‌తండాలో చోరీ

చింతపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం రాజ్యానాయక్‌తండాలో చోరీ జరిగింది. ఎస్‌ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజ్యానాయక్‌తండాకు చెందిన వృద్ధురాలు వడ్త్యా ముత్యాలీ ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తోంది. తెల్లవారుజామున దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై దాడి చేసి మెడలోని 8 తులాల పుస్తెలతాడు, రూ. 1.50 నలక్షల నగదు, 20 తులాల వెండి ఆభరణాలు చోరీ చేశారు. ముత్యాలీ కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. కుమారుడు భాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

దొడ్డు యూరియా పేరుతో దోపిడీ

- బస్తాపై రూ.74 అదనపు వసూలు
- సహకార సంఘాల్లో సన్న యూరియా
- డీలర్ల వద్ద దొడ్డు యూరియా
- రూ.15 కోట్ల మేర రైతుకు నష్టం

నాగార్జునసాగర్ ఆయకట్టులో దొడ్డు యూరియాపై రైతుల ఆసక్తి. మార్కెట్‌లో కొరతను ఆసరా చేసుకుని ప్రైవేట్‌ఎరువుల దుకాణదారులు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రతీ యూరియా బస్తాను రూ.74ల అధిక ధరకు విక్రయిస్తున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల వరకు యూరియాను విక్రయించారు. ఇందులో 30 శాతం మేర 4 వేల టన్నుల వరకు దొడ్డు యూరియాను విక్రయించారు. దీని నుంచి సుమారు రూ.15 కోట్లకు పైగానే రైతుల నుంచి అదనంగా వసూలు చేసినట్లు సమాచారం.

(ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)



రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు, సన్న యూరియాలను బస్తా రూ.266లకే అందిస్తుంది. ఆ మేరకు సహకార సంఘాల్లో రైతులు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఆయా కేంద్రాలకు దొడ్డు యూరియా రాష్ట్ర ప్రభుత్వం సరైన మోతాదులో సరఫరా కావడం లేదు. వారంలో ఒకటి రెండుసార్లు నల్లగొండ జిల్లాలోని బఫర్ స్టాక్ కేంద్రం మిర్యాలగూడకు యూరియా వ్యాగన్లు వస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. కాగా జనవరి, ఫిబ్రవరి, మార్చి నాటికి వరి సాగుకు సంబంధించి రైతులు పెద్దమొత్తంలో యూరియాను వినియోగించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రైతులకు తక్కువ రేటుకు ప్రభుత్వం అందించే ధర ప్రకారం సహకార సంఘాల్లో సన్న యూరియా ఇస్తుండగా దొడ్డు యూరియా నామమాత్రంగా సరఫరా చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క సహకార సంఘానికి 10 లారీల యూరియా సరఫరా చేస్తే వాటిలో 2 లేదా 3 లారీ దొడ్డు యూరియా మిగిలిన ఏడు లారీలు సన్న యూరియా అందజేస్తున్నారు. అదే ప్రైవేట్ డీలర్లకు 80 శాతం దొడ్డు యూరియా, 20శాతం సన్న యూరియా సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో రైతులు ప్రైవేట్ డీలర్లు, వ్యాపారుల వద్ద దొడ్డు యూరియాను కొనుగోలు చేయాల్సి వస్తోంది. మార్కెట్‌లో డిమాండ్, సహకార సంఘాల్లో దొడ్డు యూరియా కొరతను పసిగట్టిన వ్యాపారులు దొడ్డు, సన్నరకం యూరియా బస్తాలకు రూ.340 తీసుకుంటున్నారు.అంటే ప్రతి బస్తాకూ రూ.74లు అదనంగా వసూలు చేస్తున్నారు.

ఎకరాకు సుమారు మూడు బస్తాలు

వరి సాగు మొత్తంలో ఎకరానికి మూడు బస్తాల యూరియాను వినియోగిస్తుంటారు. ప్రాథమిక దశలో ఒక బస్తా యూరియా అవసరం ఉంటుంది. జిల్లాలో 6.35లక్షల ఆయకట్టు ఉండగా యాసంగిలో 5 లక్షల ఎకరాల వరకు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాతో ఉన్నారు. ఇప్పటివరకు సుమారు 2.5 లక్షల ఎకరాల వరకు సాగు చేసినట్లు భావిస్తున్నారు. కాగా యాసంగి సీజన్‌కు 50వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం డీలర్లు, సహకార సంఘాల వద్ద 20వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సహకార సంఘాలు, రైతు సేవాకేంద్రాలు, ఎన్‌డీసీఎంఎస్‌లో యూరియాను మాత్రమే రూ.266లు విక్రయిస్తున్నారు. జిల్లాలో సహకార, రైతుసేవా కేంద్రాలు, ఎన్‌డీసీఎంఎస్ కేంద్రాలు 155ఉండగా,ఫెర్టిలైజర్ దుకాణాలు 400లు పైనే ఉన్నాయి. 12వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఇప్పటికే విక్రయించారు. ఇందులో 4వేల మెట్రిక్‌టన్నుల దొడ్డు యూరియా విక్రయించారు. అందులో ఒక్కో బస్తాపై రూ.74 అదనంగా వసూలు చేస్తున్నారన్న నేపథ్యంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద కొనుగోళ్లకు సంబంధించి సుమారు రూ.15 కోట్లకు పైగా అదనంగా రైతుల నుంచి వసూలు చేసినట్లు తెలుస్తోంది. ప్రైవేట్ డీలర్లు సిండికేట్‌గా మారడంతో పాటు వ్యవసాయ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని డీలర్లు నయా దందా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మిర్యాలగూడ బఫర్ స్టాక్ నుంచి రవాణా పేరుతో బస్తాకు రూ.74లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్నేళ్లుగా అక్రమాలకు జరుగుతున్నా పట్టించుకునే అధికారులు లేరు.

ఎమ్మార్పీకే యూరియా విక్రయించాలి



ఎమ్మార్పీ ధర ప్రకారమే యూరియా విక్రయించాలి. ప్రతి బస్తాపై రూ.74లు అదనంగా తీసుకోవడం సరికాదు. రైతుల శ్రమను ఫెర్టిలైజర్ దుకాణాల డీలర్లు దోచుకుంటున్నారు. ట్రాన్స్‌పోర్ట్ పేరుతో రూ.10, రూ.20 తీసుకోవచ్చు. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో పెద్దఎత్తున రైతుల నుంచి యూరియాకు డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు.

జడ శ్రీనివాస్, రైతు, హుజూర్‌నగర్

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



యూరియాను ఎమ్మార్పీ ధర ప్రకారమే విక్రయించాలి. అధిక రేటుకు విక్రయించే డీలర్లపై చర్యలు తీసుకుంటాం. మిర్యాలగూడలోని బఫర్ స్టాక్ నుంచి ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నందున బస్తాకు రూ.10, రూ.20 తీసుకుంటున్నట్లు సమాచారం ఉంది. సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలకు ప్రభుత్వమే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు భరిస్తున్నందున ఎమ్మార్పీ ధరలకే సరఫరా చేస్తున్నారు.

- శ్రీధర్‌రెడ్డి జేడీఏ, సూర్యాపేట జిల్లా

కత్తితో పొడిచి... మర్మాంగాలపై దాడిచేసి

- భూతగాదాలతో వరుసకు అన్నయ్య హత్య



శేషు(ఫైల్‌ఫొటో)

ఆత్మకూర్ (ఎస్), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వరుసకు కుమారుడైన యువకుడిని భార్యాభర్తలు దారుణంగా హత్య చేశారు. కుమారుడు కత్తితో పొడిచి... గొంతు కోయగా... బతికి ఉన్నాడేమోననే అనుమానంతో మర్మాంగాలపై దాడి చేశారు.. భూతగాదాల నేపథ్యంలో మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం లక్ష్మీనాయక్‌తండాలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ మహేశ్వర్, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీనాయక్‌తండాకు చెందిన ధరావత్ లక్ష్మణ్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండగా కుమారుడు శేషు(35) ఉన్నాడు. లక్ష్మణ్ సోదరులు శ్రీను, వెంకన్నలు వ్యవసాయం చేస్తున్నారు. వెంకన్న కుమారుడు దీపక్ తండ్రికి వ్యవసాయంలో చేదోడుగా ఉంటాడు. ముగ్గురు సోదరులు లక్ష్మణ్, శ్రీను, వెంకన్నల మధ్య 2017నుంచి భూతగాదాలు ఉన్నాయి. భూపంపిణీలో తేడాలు రావటంతో ముగ్గురి మధ్య ఘర్షణలు నెలకొని పెద్దమనుషుల మధ్య మాట్లాడుకుంటున్నారు. లక్ష్మణ్ కుమారుడు శేషు(35) వ్యవసాయం చేయడంతో పాటు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అంబులెన్సుకు ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శేషు మంగళవారం రాత్రి 12గంటలకు విధులు ముగించుకుని, బైక్‌పై లక్ష్మీనాయక్‌తండాకు బయలుదేరాడు.మార్గమధ్యలో తండా సమీపంలో ఎస్సారెస్పీ కాలువ సమీపంలో శేషు బాబాయి ధరావత్ వెంకన్న, ఆయన కుమారుడు దీపక్, స్నేహితులు ధరావత్ రాజేష్, ధరావత్ సురేశ్, జర్పుల ప్రవీణ్‌లు కూర్చొని మద్యం తాగుతూ పెద్దగాఅరుస్తూ శేషు బైక్‌ను ఆపారు. భూతగాదాలు మనసులో పెట్టుకుని దీపక్ వరుసకు సోదరుడైన శేషుతో గొడవ పెట్టుకున్నాడు. రాజేష్, సురేశ్, ప్రవీణ్‌లు శేషును పట్టుకోగా, దీపక్ తన స్కూటర్‌లో ఉన్న కత్తిని తీసి శేషును పొడిచాడు. వెంటనే దీపక్ తన తండ్రి వెంకన్న, తల్లి సుజాతలను పిలువగా శేషు భయంతో పారిపోయి తండాలోని వాంకుడోత్ రంగా ఇంటి వెనుక ఉన్న గుడిసెలోకి వెళ్లి దాక్కున్నాడు. దీపక్, తల్లిదండ్రులు వెంకన్న, సుజాతలు వెంబడించి గుడిసెలో దాక్కున్న శేషును కత్తితో గొంతు కోసి, కడుపులో పొడిచి, మర్మాంగాలు పిసికి హత్యచేశారు. ఈ క్రమంలో శేషు అరుపులు విని ఆయన భార్య ధరావత్ లలిత అక్కడికి వెళ్లటంతో నిందితులు పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన శేషును తండావాసులతో కలిసి కుటుంబ సభ్యులు సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన భర్తను మృతుని మరో బాబాయి ధరావత్ శ్రీను ప్రోత్సాహంతో వెంకన్న దీపక్, సుజాత మరికొందరిరితో కలసి పథకం ప్రకారం హత్య చేశారని భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేశ్వర్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని రూరల్ సీఐ రాజశేఖర్ పరిశీలించారు. శేషుకు, నిందితులు దీపక్, వెంకన్నలకు 2017నుంచి భూతగాదాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మీనాయక్‌తండాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా లక్ష్మీనాయక్ తండాలో ఆత్మకూరు, పెన్‌పహాడ్ రూరల్ ఎస్‌ఐలతో పాటు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

దావత్ డబ్బుల కోసం పంచాయితీ

కానిస్టేబుల్, హోంగార్డు సస్పెన్షన్

పెన్‌పహాడ్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): డబ్బుల పంపకాల విషయమై పోలీస్‌స్టేషన్ ఆవరణలో కొట్టుకున్న కానిస్టేబుల్, హోంగార్డులను సస్పెండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పెన్‌పహాడ్ ఎస్‌ఐ గోపికృష్ణ వివరాలు వెల్లడించారు. పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జాటోతు రవికుమార్, హోంగార్డు గంజి శ్రీనును డిసెంబరు 28వ తేదీన ఒక టీస్టాల్ వ్యక్తి నూతన సంవత్సరం సందర్భంగా దావత్ చేసుకొమ్మని ఇద్దరికి కలిపి రూ.1500 ఇచ్చాడు. ఆ డబ్బులను కానిస్టేబుల్ రవికుమార్ మాత్రమే ఉంచుకొని హోంగార్డు శ్రీనుకు ఇవ్వలేదు. ఈ విషయంలో హోంగార్డు శ్రీను కానిస్టేబుల్ రవితో ఘర్షణపడ్డారు. పోలీస్‌స్టేషన్‌లో పట్టపగలే కొట్టుకోవడంతో ఈ సమాచారం జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లింది. దీంతో వారిద్దరిని సస్పెండ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్రగాయాలు

ఆత్మకూరు(ఎస్), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం పాతర్లపహాడ్ సమీపంలో జరిగింది. ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొంతం బుచ్చమ్మ నూతన సంవత్సరం సందర్భంగా పాతర్లపహాడ్ స్టేజీ వద్ద ఉన్న చర్చి వైపువెళ్తోంది. ఈ క్రమంలో సూర్యాపేట నుంచి నూతనకల్ మీదుగా మహబూబ్‌నగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు బిక్షమమ్మను ఢీకొట్టింది. ప్రమాదంలో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు సూర్యాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుచ్చమ్మ కుమారుడు పురుషోత్తం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

ఐటీ టవర్ ఏర్పాటు విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

చౌటుప్పల్ టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట ఓఆర్‌ఆర్ జంక్షన్ సమీపంలో హైవే వెంట ఐటీ టవర్ ఏర్పాటు విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భువనగిరి ఎంపీ చామల అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన సామాజిక ఉద్యమకారుడు మన్నె నర్సింహారెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఆయన్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ టవర్ ఏర్పాటువిషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఐటీటవర్‌ను ఏర్పాటుచేయడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి వెంట అభివృద్ధి చెందడంతో పాటు అన్నిప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని నర్సింహారెడ్డి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ మాట్లాడుతూ ఐటీటవర్ ఏర్పాటుతో అభివృద్ధితో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎంపీని కలిసిన వారిలో సామాజిక కార్యకర్తలు వాకిటి రవీందర్‌రెడ్డి, ఎం.రమేష్ ఉన్నారు. అదేవిధంగా చౌటుప్పల్‌కు చెందిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను ఎంపీని కలిశారు.



ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన మన్నె నర్సింహారెడ్డి

సందడే..సందడి

● గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రయ్‌రయ్ ● సాగర్‌లో న్యూ ఇయర్ కోలాహలం ● భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికుల పాట్లు

బీబీనగర్, నాగార్జునసాగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం పర్యాటకుల రద్దీ నెలకొంది. కొత్త సంవత్సర వేడుకలతోపాటు సెలవురోజు కావడంతో జాతీయ రహదారులు రద్దీగా మారాయి. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి న్యూ ఇయర్ రద్దీ కనిపించింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద సాయంత్రం హైదరాబాద్ వైపు తిరుగు ప్రయాణ సమయంలో వాహనాలు మూడు కిలోమీటర్ల మేర బారులుతీరాయి. నూతన సంవత్సరం సెలవుదినం కావడంతో హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి, స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి దైవ దర్శనాలకోసం పెద్దసంఖ్యలో భారీగా తరలివెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌వైపు వెళ్లే మార్గంలో వాహనాల రద్దీ పెరిగింది.



దీంతో గూడూరు టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు ఉన్న ఆరు గేట్లతో పాటు అదనంగా మరో రెండు గేట్లను తెరిచి వాహనాలను పంపించారు. సాధారణంగా 20వేల వాహనాలు వెళుతుండగా బుధవారం అదనంగా 3నుంచి 4వేల వాహనాలు రాకపోకలు కొనసాగించినట్లు టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు.

సాగర్‌లో పర్యాటకుల కోలాహలం

నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలకడానికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు మంగళవారం రాత్రే నాగార్జునసాగర్‌కు చేరుకున్నారు. దీంతో సాగర్‌లో ఉన్న అతిథి గృహాలన్నీ మంగళ, బుధవారం నిండిపోయాయి. కాగా బుధవారం ఉదయం వివిధ ప్రాంతాల నుంచి ట్రావెల్ బస్సుల్లో పర్యాటకులు సాగర్‌కు చేరుకొని డీజే సౌండ్‌లతో డ్యాన్సులు చేస్తూ చెట్ల కింద వంటలు చేసుకొని విందు భోజనాలు చేశారు. దీంతో డౌన్ పార్కు పార్కింగ్ వద్ద, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే మార్గంలో భారీగా ట్రావెల్ బస్సులు నిలిచాయి. హిల్‌కాలనీ విజయవిహార్ వెనుక ఉన్న పర్యాటక శాఖ లాంచీ స్టేషన్ నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు మూడు ట్రిప్పుల లాంచీలను నడిపినట్లు అధికారులు తెలిపారు. బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, విజయవిహార్, పాత వంతెన, ప్రధాన జల విద్యుత్ కేంద్రాల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది.

అర్ధరాత్రి ప్రయాణికుల వెతలు

భువనగిరి టౌన్, జనవరి1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం తొలిరోజున దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులు బుధవారం అర్ధరాత్రి దాటేవరకూ బస్సులకోసం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్ర బస్టాండ్‌లో పడిగాపులు కాశారు. గమ్యస్థానాలకు వెళ్లేందుకు బస్సులు లేకపోవడంతో చలిలో వణుకుతూ ఎదురు చూసినప్పటికీ బస్సుల జాడ, ఆర్టీసీ అధికారుల ఆచూకీ కనుమరుగైంది. ఇదే అదునుగా ప్రైవేట్ ఆపరేటర్లు భువనగిరి నుంచి ఉప్పల్‌కు ఒక్కొక్కరికి రూ.200 (బస్సు చార్జీ రూ.70) వసూలు చేయగా, రోజువారీగా రూ.10కి విక్రయించే టీని రూ.25కు విక్రయించి, ప్రయాణికుల అవసరాన్ని సొమ్ము చేసుకున్నారు. స్వర్ణగిరి దేవాలయం మార్గంలో గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించగా యాదగిరిగుట్ట మార్గంలో బస్సుల జాడ లేదు. ఈ ఘటనపై యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్‌ను వివరణ కోరగా.. ఒక్కరోజే 100 అదనపు ట్రిప్పులు నడిపామని, అయినా ఊహించని స్థాయిలో ప్రయాణికులు వచ్చారన్నారు. బస్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికుల కోసం మరో నాలుగు బస్సులు నడిపి, గమ్యస్థానాలకు చేరుస్తామన్నారు.

ఏడుగురితో వచ్చాము



యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రం పరిధిలోని స్వర్ణగిరి దేవాలయ సందర్శనార్థం బుధవారం మధ్యాహ్నం వచ్చాం. దైవ దర్శనం అనంతరం రాత్రి 9 గంటలకు భువనగిరి బస్టాండ్‌కు వచ్చాం. మా బృందంలో నలుగురు పిల్లలు, ముగ్గురం మహిళలం ఉన్నా. కానీ బస్సులు లేకపోవడం, ఆటోలలో అధిక చార్జీలు చెల్లించే స్తోమత లేకపోవడంతో బస్టాండ్‌లో ఇరుక్కుపోయాం.

శాంతాబాయి, సికింద్రాబాద్.



యాదగిరికొండపై 'నూతన' రద్దీ

భువనగిరి అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం బుధవారం భక్తులతో సందడిగా మారింది. నూతన సంవత్సరం మొదటి రోజు ఇష్టదైవాలను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 50వేల మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, ధర్మ దర్శనానికి రెండు గంటలు, వీఐపీ టికెట్(రూ.150) దర్శనానికి గంట సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. భక్తులను కొండపైకి తరలించేందుకు రద్దీకి తగినన్ని బస్సులను ఏర్పాటు చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి దివ్యక్షేత్రంలో నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను అభిషేకించి తులసీ దళాలతో సహస్రనామార్చన నిర్వహించారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. గజవాహన సేవలో ఊరేగించి విష్వక్సేనుడి తొలి పూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్ర రీతిలో నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారిని బుధవారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాధరాణీ, స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఐఏఎస్ గౌతమ్, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వేర్వేరుగా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.



భువనగిరి బస్టాండ్‌లో బస్సులకోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

సాగర్‌లో పర్యాటకుల రద్దీ



గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

మోదీ కృషితో 'ఖాదీ'కి ప్రపంచ గుర్తింపు

● భారత ప్రభుత్వ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్



మనోజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న చేనేత కార్మికులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ కృషితో 'ఖాదీ'కి ప్రపంచ గుర్తింపు వచ్చిందని భారత ప్రభుత్వ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ అన్నారు. చేనేత పరిశ్రమ, చేతివృత్తిదారుల జీవనస్థితిగతులు, వారి పనివిధానం తెలుసుకునేందుకు బుధవారం యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు. ముందుగా రూరల్ టూరిజం సెంటర్‌ను ఆయన సందర్శించి మ్యూజియంలోని లీవ్‌టుక్లాత్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. భూదాన్ గంగోత్రి ప్రాంగణంలోని ఆచార్య వినోబాభావే, ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాలకు నివాళులర్పించారు. చేనేత వస్త్ర తయారీ ప్రక్రియలైన వార్పు, వెఫ్ట్, రీలింగ్, డిజైనింగ్, టైయింగ్, డైయింగ్, మగ్గంపై నేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల స్థాపనకు స్వచ్ఛందంగా ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల జోనల్ డిప్యూటీ సీఈవో మదన్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఎంఎన్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ మనోజ్, పీఎంఈజీపీ రాష్ట్ర నోడల్ అధికారి జి.నారాయణరావు, కలాపునర్వి చేనేత యూనిట్ నిర్వాహకుడు సాయిని భరత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి 500 పుస్తకాలు బహూకరణ



లైబ్రరీకి అందజేసిన పుస్తకాలను చూపుతున్న పాఠకులు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి1(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ప్రజాకవి కాళోజీ గ్రంథాలయానికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ నిర్వాహకులు సుమారు 500 పుస్తకాలను బహూకరించారు. దాతల సహకారంతో గ్రామంలో ప్రజాకవి కాళోజి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులు, యువత, ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల 500 పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు ఆందోజు నాగభూషణం, అనుముల శ్రీనివాస్, లోడె నరేష్, ఎదటి తిరుమలేష్, భాను ప్రసాద్, రహమన్, ఇస్తారి, అహ్మద్ పాల్గొన్నారు.

బడికి రావడంలేదని..

ఇంటికి పంపారు

● 16మంది ఉపాధ్యాయులపై వేటు

● సర్వీసు నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం

దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా

యాదాద్రి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న 16మంది ఉపాధ్యాయులపై విద్యాశాఖ వేటు వేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మంది ఉపాధ్యాయులు కొన్ని సంవత్సరాలుగా అనధికారికంగా విధులకు డుమ్మా కొడుతున్నారు. వీరిలో కొంతమంది 2005 నుంచి విధులకు గైర్హాజరైన వారు కూడా ఉన్నారు. జిల్లాలో పలు పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీలు) వై. విజయలక్ష్మి, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్. ఉమారాణి, బి. ప్రభాకర్‌రెడ్డి, అబ్దుల్ హమీద్, సీహెచ్. స్వప్న, జి.మాధవి, ఎస్.నవీన్‌కుమార్, ఎం. ఉమాదేవి, బి.క్రాంతి కిరణ్, జె. ఉమాదేవి, ఎ.నర్సింహారావు, ఎం. శైలజ, సీహెచ్. భాగ్యలక్ష్మి, సీహెచ్. కిరణ్‌కుమారితో పాటు స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్స్) బి. గీతరాణి కొన్ని సంవత్సరాలుగా విధులు గైర్హాజరవుతున్నారు. ఉద్యోగుల బదిలీల్లో భాగంగా ప్రభుత్వం 317ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో కింద ఏపీ జిల్లాల్లో పనిచేస్తారన్నది తప్పకుండా నమోదు చేయాల్సి ఉంది. అయితే వీరు ఈ జీవో కింద బదిలీ కోసం దరఖాస్తు చేసుకోలేదు. దీంతో దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులకు విద్యాశాఖ షోకాజ్ నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులకు కూడా వారు స్పందించలేదు. మరోవైపు అనధికారికంగా సెలవులో ఉన్నటువంటి ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగిస్తున్నామని నోటిఫికేషన్ జారీచేశారు. అయినప్పటికీ ఉపాధ్యాయులు స్పందించలేదు. దీంతో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ వెల్లడించారు.

పెద్దగుట్టపై పతంగి ఎగిరేనా..?

● అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌కోసం నిరీక్షణ ● పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ● చివరిసారిగా 2017లో నిర్వహణ



కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న క్రీడాకారులు, స్థానికులు(ఫైల్)

తెలంగాణకే తలమానికంగా విరాజిల్లుతోన్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు ఏడేళ్ల క్రితం పతంగుల పండుగ నిర్వహించారు. గత ప్రభుత్వం సంక్రాంతికి అంతర్జాతీయ పతంగుల (ఇంటర్‌నేషనల్ కైట్ ఫెస్టివల్) పండుగకు యాదగిరిగుట్ట ఆలయాన్ని వేదిక చేసి మురిపించి ఆ తర్వాత మరిపించింది. విదేశీ క్రీడాకారులతో అంబరాన్నంటిన పతంగుల పోటీలు ప్రతీ సంవత్సరం నిర్వహించలేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వదిలేశాయి. అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు సాధించేలా తిరిగి పతంగుల పండగ చేసేనా..? ఆలయ ప్రాశస్త్యం పెంచేనా..! అంటూ గత వైభవంకోసం ఏ ఏటీకాయేడు ఎదురుచూస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)

గత ప్రభుత్వ హయాంలో ఆలయానికి అభిముఖంగా ఉన్న పెద్దగుట్టపై మాజీ దేవాదాయ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్, ఈవో, వైటీడీఏ వైస్‌చైర్మన్ జి.కిషన్‌రావు ప్రారంభించారు. గత ప్రభుత్వం విస్తృత ప్రచారం తర్వాత చేపట్టి విదేశీ క్రీడాకారులను ఆహ్వానించి పతంగులు ఎగురవేసిన 2017లో మాత్రమే నిర్వహించి తర్వాత వదిలేసింది. 2023 డిసెంబరులో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత ఇంటర్‌నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహించే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. గతేడాది వదిలేసినా... ఈ సారి నిర్వహిస్తారో..? లేదో..? తేలాల్సి ఉంది.



ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న నాటి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి(ఫైల్)

ఏటా పతంగుల పండుగ కొనసాగాలి

ఆలయ ప్రాశస్త్యాన్ని విదేశీయుల ద్వారా అంతర్జాతీయస్థాయిలో తెలిసేలా చేసిన కృషిని ప్రతీ ఒక్కరు స్వాగతించారు. ఏటా నిర్వహించే పండుగ వదిలేయకుండా ఆనవాయితీగా కొనసాగించాలి. దీంతోపాటు భూదాన్‌పోచంపల్లి ఉత్సవాలు, భువనగిరి ఖిల్లా వేదికగా భువనగిరి ఉత్సవాలు నిర్వహించి యాదాద్రి జిల్లాకే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందేకు అప్పట్లో కలెక్టర్ అనితారామచంద్రన్ చెప్పారు. ఆలయంలో పాత ఆచారాల పునరుద్ధరణకు ముందుకెళ్తున్న తరుణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఆలయ ప్రాశస్త్యం విశ్వవ్యాప్తం చేసేందుకు పతంగుల పండగ ఎంతో దోహదపడుతోంది.

17దేశాల నుంచి క్రీడాకారులు

గత ప్రభుత్వ పెద్దలు వైటీడీఏ, రాష్ట్ర పర్యాటక శాఖ, ఆగాఖాన్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన పతంగుల పండుగ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో స్కాట్‌లాండ్, ఫ్రాన్స్, ఇండోనేషియా, సింగపూర్, జపాన్, యూకే, వియత్నాం, మలేషియా, శ్రీలంక, ఇటలీ, దక్షిణ కొరియా తదితర దేశాలకు చెందిన సుమారు 32మంది పతంగుల క్రీడాకారులు పలు ఆకృతుల్లోని పతంగులను ఎగురవేసి సందర్శకులను అబ్బురపరిచారు. హైదరాబాద్‌కు చెందిన కోహినూర్ కైట్ క్లబ్ మాత్రమే తెలంగాణ సంప్రదాయాన్ని తెలియజేసే విధంగా పతంగులను ఎగురవేసింది. ఈ పండుగలో పాల్గొన్న విదేశీ క్రీడాకారులు స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. వైష్ణవ సంప్రదాయరీతిలో తిలకధారణతో విదేశీ క్రీడాకారులు పతంగుల పండుగలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పర్యాటక శాఖను సంప్రదిస్తాం



గతంలో విదేశీ క్రీడాకారులతో పర్యాటక శాఖ అనుమతితో పతంగుల పండగ నిర్వహించాం. అప్పట్లో టూరిజంశాఖ ఆహ్వానంమేరకు తెలంగాణకు వచ్చిన 11దేశాలకు చెందిన 32మంది క్రీడాకారులతో యాదగిరిగుట్ట ఆలయ ప్రాశస్త్యం పెంచేందుకు పండగ నిర్వహించాం. తిరిగి అదే శాఖను సంప్రదించి యాదగిరిగుట్టలో స్థల పరిశీలన చేసి పతంగుల పండగ నిర్వహించేందుకు కృషి చేస్తాం.

జి. కిషన్‌రావు, వైటీడీఏ వైస్ చైర్మన్

నాడు అద్దాల మేడ..

నేడు శిథిల గోడ

నాటి అద్దాల మేడ నేడు శిథిల గోడగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట కోటలో 250ఏళ్ల కిత్రం నిర్మించిన అద్దాల మేడ ఆలనపాలన లేక శిథిలంగా మారింది. నాటి జ్ఞాపకాలు రాబోయే తరాలకు సాక్ష్యాలుగా లేకుండా కనుమరుగుతున్నాయి. ప్రభుత్వం కోటను పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(ఆంధ్రజ్యోతి-రాజాపేట)



30ఏళ్ల క్రితం ఉన్న రాజాపేట కోటలోని అద్దాల మేడ(ఫైల్)



శిథిలమైన రాజాపేట కోటలోని అద్దాల మేడ

హ్యాపీ న్యూఇయర్ సీఎం సార్

సీఎంను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు



సీఎంతో భువనగిరి ఎంపీ చామల



సీఎంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ ఉన్నారు.

● భువనగిరి రూరల్, భూదాన్‌పోచంపల్లి, దేవరకొండ



సీఎంతో దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

కమ్మగూడెం చర్చీకి వందేళ్ల చరిత్ర

» ప్రారంభమైన చర్చి వార్షికోత్సవాలు
» ఐదు రోజుల పాటు నిర్వహణ

కమ్మగూడెం చర్చిలో కొవ్వొత్తులు సమర్పిస్తున్న భక్తులు





కమ్మగూడెం చర్చి
(ఏసు నామకరణ దేవాలయం)

మునుగోడు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ పరిధి లోని కమ్మగూడెం చర్చి (ఏసు నామకరణ దేవాలయం)లో జాతర వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉత్సవాలను ప్రారంభించినట్లు స్థానిక విచారణ గురువు ఫాదర్ ధన్‌రాజ్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం చర్చిలో కొవ్వొత్తుల సమర్పణ చేసిన క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ముందుగా బ్యాండ్ వాయిద్యాల నడుమ క్రైస్తవులు తమ ఇంటి నుంచి సామూహిక ప్రదర్శనలతో కొవ్వొత్తులను తీసుకువచ్చారు. రాత్రి సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో భక్తి గీతాల పనతో ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ వేడుకల్లో భాగంగా చర్చితో పాటు మరియామాత, ముఖ ద్వారం వంటి పలుచోట్ల విద్యుత్ దీపాలను అందంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు వెలుగులతో విరజిమ్ముతున్నాయి.

ఇదీ ప్రస్థానం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన కొండ వెంకటరెడ్డి అనే క్రైస్తవుడు 1910లో తన బంధుమిత్రులతో కలసి జిల్లాలోని మేళ్లచెరువుకు వలస వచ్చాడు. అనంతరం మునుగోడు మండలం కమ్మగూడెం గ్రామానికి చేరుకున్నారు. ఇక్కడ పెద్దఎత్తున భూములను కొనుగోలు చేసి వివిధ వ్యవసాయ పంటల సాగు చేస్తూ జీవనం సాగించారు. స్థానికులను పనులకు పిలిచి ఉపాధి కల్పించేవారు. తన బంధువులతో కలిసి పట్టణంలోని ఓచోట కమ్మల పాకలను ఏర్పాటు చేసుకున్నారు. మరో పక్క దైవ సంకల్పంతో ప్రార్థనల కోసం కమ్మల పాకతో అదే సంవత్సరం చర్చిని ఏర్పాటు చేశారు. ప్రతి నిత్యం ఆ చర్చిలో ప్రార్థనలు చేసేవారు. అదే ప్రస్తుతం కమ్మగూడెం గ్రామంగా నిలిచింది. అప్పట్లో దేవదత్త అనే గురువు వచ్చి ప్రార్థనలు చేస్తూ క్రైస్తవ మతంపై విస్తృత ప్రచారం చేసి అభివృద్ధికి కృషి చేశారు. తర్వాత ఇటలీ దేశం నుంచి లెంతి, కాశిరాగి, తినెల్లి, కార్లో గొన్విన్ అనే గురువులు వరసగా వచ్చి ఇక్కడ సామూహిక ప్రార్థనలు చేసుకుంటూ నిర్వహణ చూసుకునేవారు. ఆ తర్వాత మన దేశానికి చెందిన పలువురు గురువులు ఆ బాధ్యతలను వరుస క్రమంలో స్వీకరించారు. 1947లో విచారణ గురువు తినెల్లి గురువు ఆధ్వర్యంలో రేకులతో చర్చిని నిర్మించారు. 1969లో అప్పటి విచారణ గురువు కార్లోగొన్విన్ ఆధ్వర్యంలో రాతితో చర్చి నిర్మాణం చేట్టారు. ఎత్తయిన గోపురాలతో ప్రత్యేక అలంకరణగా చర్చిని నిర్మించారు.

● చర్చిని మొట్టమొదట కమ్మలు, చొప్పదంట్లతో చర్చి నెలకొల్పి వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భానికి తీపిగుర్తుగా 2010లో గ్రామ శతాబ్ది వేడుకలను వైభవంగా నిర్వహించారు.

ఐదు రోజుల పాటు నిర్వహణ

మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం చర్చి (ఏసు నామకరణ దేవాలయం)లో జనవరి 1, 2, 3, 4, 5వ తేదీలు ఐదు రోజుల పాటు ఊరి పండుగ (జాతర) వేడుకలు జరగనున్నాయి. ఏసుప్రభువు జననానంతరం 8వ రోజున అప్పట్లో ఇక్కడ చర్చిని ఏర్పాటు చేసిన దినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. జాతరలో మొదటి రోజు మధ్య రాత్రివేళ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలతో ఉత్సవాలు ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం కొవొత్తుల ప్రదర్శన అనంతరం సమర్పణ, రెండు, మూడు, నాలుగో రోజున దివ్యబలి పూజలు, ఐదో రోజున ఆత్మలకు పూజలతో ఉత్సవాలు ముగుస్తాయి. జాతరలో ప్రధానంగా జరిగే దివ్యబలి పూజ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచి ఫాదర్లు, సిస్టర్లు, క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వారితో పాటు ప్రముఖులు హాజరవుతారు. పరిసర గ్రామాల నుంచి కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు జాతరకు వస్తారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తమ మొక్కులు తీర్చుకొంటారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. చర్చితో పాటు వివిధ చోట్ల ఉన్న గృహాలను అందంగా మస్తాబు చేశారు. దీపకాంతులు విరజిమ్మేందుకు రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఈసారి ఉత్సవాలను వైభవంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నట్లు చర్చి విచారణ గురువు ఫాదర్ ధన్‌రాజ్‌రెడ్డి తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా అరుణ



అరుణ

చిట్యాలరూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా చిట్యాల మండలం ఆరెగూడెంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బడుగు అరుణ ఎన్నికయ్యారు. నల్లగొండలో ఇటీవల జరిగిన సంఘం సమావేశాల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఉన్న అరుణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపునకు కృషి చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి తగిన విధంగా అవగాహన కల్పిస్తామని, ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తమ సంఘం పక్షాన కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. అంతేకాక ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, పరిష్కారానికి ముందుడి పోరాడుతామన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



ఎల్లమ్మ ఆలయం ఎదుట భక్తుల కోలాహలం (ఇన్‌సెట్‌లో) ప్రత్యేక అలంకరణంలో అమ్మవారు

కనగల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయానికి బుధవారం కొత్త ఏడాది తొలిరోజు పురస్కరించుకుని భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రదిక్షణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమ అభిషేక పూజలు జరిపించి చీరసారె ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం అర్చకులు అమ్మవారికి వివిధ రకాల పూలమాలలతో విశేష అలంకరణ చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈవో జయరామయ్య ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



న్యూఇయర్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక పోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించిందన్నారు. నూతన సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌పై సానుభూతి ఉందని భవిష్యత్తు అంతా బీఆర్ఎస్‌దేనన్నారు. అనంతరం న్యూఇయర్ కేక్ కట్ చేసి స్వీట్లను పంచి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, వెంకటేశ్వర్లు, నారాయణరావు, వెంకట్‌రెడ్డి, శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కరీంపాషా, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జమాల్ ఖాద్రీ, కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు గణేష్, ఉట్కూరి వెంకట్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి'

నాంపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హాస్టళ్ల, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొద్ది రోజులుగా సమగ్రశిక్ష ఉద్యోగులు విద్యాశాఖలో విలీనం చేయాలని దీక్షలు చేస్తున్నారని, ఈ దీక్షలు చేయడం వల్ల చదువు కొనసాగకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించి దీక్ష విరమించేలా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేష్‌కుమార్, శశి, రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచి ఇవ్వాలి : సీపీఎం

నల్లగొండరూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, వింతంతువులకు పెంచిన పింఛన్ ఇవ్వాలని సీపీఎం నాయకులు తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని 1,2వ వార్డు పానగల్‌లో పింఛన్ల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా లబ్ధిదారులకు పింఛన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఒంటరి మహిళలకు కూడా పింఛన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అంతేకాక దరఖాస్తు చేసుకున్న వారికి కూడా కొత్త పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు యాదయ్య, నరేష్, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో మాట్లాడుతున్న తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి

నూతన సందడి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
కిటకిటలాడిన ఆలయాలు
చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు
హుషారుగా కేక్ కటింగ్‌లు



నల్లగొండ పట్టణంలో ముగ్గు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న మహిళలు, చిన్నారులు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని వర్గాల ప్రజలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు నిర్వహించారు. జిల్లాలోని వి విధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను మం గళ వారం రాత్రి, బుధవారం ఘనంగా నిర్వహించా రు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు కాగానే 2024కి వీడ్కోలు 2025కు స్వాగతం పలుకుతూ యు వతీ యువకులు వీధుల్లోకి వచ్చి కేరింతలు కొడుతూ బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. పలువురు కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామాల్లో మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగురంగుల అందమైన ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సమీపంలోని ఆలయాలను దర్శించుకుని ఇష్ట దైవానికి అర్చనలు, అభిషేకాలు చేశారు. నల్లగొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కుటుంబ సమేతంగా భూపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. నార్కట్‌పల్లిలో నూతన సంవత్సరానికి సంబరాల మధ్య స్వాగతం పలికారు. పట్టణంలోని వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఈవో జయరామయ్య, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కట్టంగూరులోని ఎస్‌కోల్ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాస్టర్ మోసెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మర్రిగూడలో చర్చి ఫాదర్లు ఏసుక్రీస్తు జననం గురించి బోధించడమే కాకుండా నూతన సంవత్సరం సందర్భంగా ప్రజల జీవితాల్లో నూతన మార్పు వచ్చేవిధంగా ఏసుక్రీస్తు చేస్తాడని ఉపదేశం చేశారు. అనంతరం కేక్‌లు కట్ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేశారు. నకిరేకల్‌లోని కనకదుర్గ దేవాలయంలో ఎమ్మెల్యే వీరేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఆయనకు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్‌లో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నకిరేకల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు.



నల్లగొండ మరియామాత చర్చి ప్రార్థనలో పాల్గొన్న భక్తులు



నకిరేకల్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు

మునుగోడు రూరల్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెఘారెడ్డి, విజయేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బరబోయిన రామకృష్ణ, నాయకులు జాల మణి, బోయపర్తి ప్రసాద్, చెరుకుపల్లి వెంకన్న, అన్వర్, కృష్ణ, సాయి, బోయపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘారెడ్డి

పెంచిన ధరల జీవో విడుదల చేయాలి : ఏఐటీయూసీ

నల్లగొండరూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): హమాలీల సమస్యలను పరిష్కరించాలని, అప్పటి వరకు సమ్మె చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ హామీల అమలు చేయడకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని గోదాముల వద్ద నిర్వహించిన సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన ధరల జీవోను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులను సరఫరా చేయడానికి మండల పాయింట్లలో హమాలీలు పని చేస్తున్నారని అన్నారు. 40 సంవత్సరాలుగా ప్రజా పంపిణీ వ్యవస్థని సమర్థవంతంగా నిర్వహించేందుకు హమాలీలు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని 187 మండల పాయింట్లలో పనిచేస్తున్న కార్మికుల శ్రమదోపిడీ జరుగుతుందన్నారు. కార్మికులు అనేక పోరాటాల ద్వారా చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతీ రెండేళ్లకు ఒకసారి హమాలీ కూలీ రేట్లు పెంచేందుకు అంగీకరించినట్లు తెలిపారు. గత సంవత్సరం అక్టోబరు 4వ తేదీన కమిషనర్‌తో నిర్వహించిన చర్చల్లో క్వింటాకు ఎగుమతి, దిగుమతికి రూ.29 చొప్పున చెల్లిస్తామని అంగీకరించట్లు తెలిపారు. ఈ మేరకు జీవోను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జీవో ప్రకారం అన్ని మండల పాయింట్లలో సొంత గోదాములు నిర్మించి, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్న హామీని అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, పీఎఫ్, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సివిల్ సప్లయి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను, జీవోను విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, జానయ్య, నాగరాజు, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



హమాలీల సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి

నల్లగొండలో బీజేపీ జెండా ఎగురవేస్తాం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వర్షిత్‌రెడ్డి, రామరాజుయాదవ్

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ మునిసిపాలిటీపై బీజేపీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ జిల్లా నాయకుడు, కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డు నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 200మందికి పైగా కార్యకర్తలు బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా పదేళ్ల నుంచి దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నారని, రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించిందని అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

గట్టుప్పల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురించి, భారత రాజ్యాంగంపై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పదవిలో ఉండి ఇష్టానుసారంగా మాట్లాడటం తగదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం, పెదగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య, బొబ్బల చంద్రయ్య, వడ్డేపల్లి లక్ష్మయ్య, శంకరయ్య, గాలయ్య, పెద్దయాదయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మల్లేశం, సీపీఎం నాయకులు

ఇన్‌చార్జి ఎంపీడీవోగా సుధాకర్

శాలిగౌరారం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి ఎంపీడీవోగా పనిచేస్తున్న బానోతు సుధాకర్ శాలిగౌరారం ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమితులయ్యారు. మంగళవారం బి.సుధాకర్ శాలిగౌరారం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. గతంలో సుధాకర్ శాలిగౌరారంలో ఎంపీవోగా పనిచేశారు.

పేదలను ఆదుకోవాలి

శాలిగౌరారం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పేదలను ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల మండలి ఉమ్మడి జిల్లా కన్వీనర్ వీపూరి పరాంకుశం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కట్టగూరి సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నూలగడ్డ కొత్తపల్లి గ్రామంలో బుధవారం నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, చీరలు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల మండలి చైర్మన్ సంపత్, రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్ ఆదేశానుసారం దాతల సహకారంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిరుపంగి పరమేష్, ఓగోటి యాదయ్య, సిరుపంగి సత్యం, తిరుమలేష్, అనిల్, గుడపురి దావీదు, యాదయ్య పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

నల్లగొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించాలని క్లీన్‌హోం - గ్రీన్‌హోం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం ఎన్‌జీ కళాశాలలో వాకర్స్ నడిచే రోడ్డు వెంబడి పండ్ల మొక్కలను నాటారు. ప్రతీరోజు ఐదు పండ్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకొని అందులో భాగంగా మొదటి రోజు మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, ఆంజనేయులు, కోటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

కట్టంగూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని శివాంజనేయ దేవస్థానానికి కట్టంగూరుకు చెందిన మూడుదుండ్ల సాయిలు - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బీరువాను అందజేశారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.0

కొత్త ఏడాది శుభం కలగాలని


నల్లగొండ రామాలయంలో..


నల్లగొండ చర్చిలో..


భువనగిరి ఖిల్లాపై ..

నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి జిల్లాలోని అన్ని కులాలు, మతాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. హిందువులు ఆలయాల్లో పూజల్లో పాల్గొని కొత్త ఏడాదిలో అంతా శుభం కలగాలని దేవుడిని వేడుకున్నారు. క్రైస్తవులు మంగళవారం అర్ధరాత్రి నుంచే ఏసు ప్రార్థనలు, దేవుడి గీతాలు ఆలపిస్తూ గడిపారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ముస్లింలు కొందరు పలు పర్యాటక ప్రాంతాలు, పార్కులకు కుటుంబ సమేతంగా వెళ్లి ఆనందంగా గడిపారు.


నల్లగొండలో డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మద్యం మత్తులో.. ప్రమాదాలకు చెక్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం మత్తులో ప్రమాదాలకు చెక్‌పడింది. న్యూ ఇయర్ పేరుతో న్యూసెన్స్ సృష్టించే మందుబాబులకు కట్టడిపడింది. ఈ ఏడాది వేడుకల సందర్భంగా ఒక్కప్రమాదమూ జరగొద్దని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవద్దనే లక్ష్యంతో 'యాక్సిడెంట్‌ఫ్రీ-ఇన్సిడెంట్‌ఫ్రీ' నినాదంతో మూడురోజుల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యాయి. జిల్లాలో సోమవారం ఆపరేషన్ చబూత్ర, మంగళ, బుధ వారాలు డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

– (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)

జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 31న రాత్రి 10 గంటల తర్వాత డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించి సీరియస్‌గా వ్యవహరించారు. ముందస్తుగానే విస్తృతంగా ప్రచారం సాగించడంతో స్వచ్ఛందంగా చాలా మంది 10గంటలకే ఇళ్లకు చేరగా, ఆ తర్వాత జిల్లా కేంద్రంతో పాటు, ప్రధాన పట్టణాలు, రహదారులపై డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించి ప్రమాదాలు, న్యూసెన్స్ ఘటనలు జరగకుండా నిరోధించారు.

ముందస్తుగానే కట్టడికి ప్రణాళిక

జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక్క అవాంఛనీయ ఘటన కూడా జరగవద్దనే సంకల్పంతో పోలీసులు ముందస్తు ప్రణాళిక రూపొందించి కట్టడి చర్యలు చేపట్టారు. ప్రధానంగా అల్లర్లు సృష్టించే ఆకతాయిలు, రాత్రివేళ మద్యం మితిమీరి సేవించి ప్రమాదాలకు కారణమవుతున్న వారిని కట్టడి చేయాలని నిర్ణయించారు. 29వ తేదీ నుంచే అందుకోసం రంగంలోకి దిగారు. రాత్రి 10గంటల తర్వాత విస్తృతస్థాయిలో డ్రంకెన్ డ్రైవ్, వాహనాల తనిఖీలు ఆపరేషన్ చబూత్ర నిర్వహించారు. 29, 30 తేదీల్లో ఆపరేషన్ చబూత్ర నిర్వహించడంతో పాటు డ్రెంకన్‌డ్రైవ్ చేపట్టారు. అందులో 250 మందికి పైగా యువకులు పట్టుబడ్డారు. 128 డీడీ కేసులు, 62 పెట్టీ కేసులు నమోదయ్యాయి. 100కు పైగా వాహనాలు సీజ్ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై 481 చలాన్లు విధించారు. డీడీ కేసుల్లో 97 మందిని కోర్టులో హాజరుపరచగా, రూ.1.19లక్షల జరిమానా, పెట్టీ కేసుల్లో 54 మందిని హాజరుపరచగా, రూ.56వేల జరిమానా, చలాన్ల ద్వారా రూ.3,51,665 జరిమానా విధించారు. పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్నీఫర్‌డాగ్ ద్వారా నార్కోటిక్స్ బృందం తనిఖీలు నిర్వహించారు.

31న విస్తృతంగా వాహన తనిఖీలు

ఈ ఏడాది డిసెంబరు 31న న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదం గానీ, ఒక్క న్యూసెన్స్ ఘటన గానీ, ఆకతాయిల అల్లర్లు గానీ నమోదు కావద్దనే సంకల్పంతో రంగంలోకి దిగిన పోలీసులు సక్సెస్ అయ్యారు. మూడు రోజుల ముందు నుంచే ఆపరేషన్ చబూత్ర, రాత్రి 10గంటల తర్వాత వాహనాల తనిఖీలు, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. దీంతో చాలా వరకు యువత రాత్రి తొందరగా ఇళ్లకు వెళ్లాలనే ఆలోచనతో వ్యవహరించారు.

రెస్టారెంట్లు, బార్లు, సిట్టింగుల వద్ద సైతం రాత్రి 10 తర్వాత మద్యం తాగడాన్ని ఆపేశారు. కాలనీల్లో, గ్రామాల్లో, రోడ్ల వెంబడి సమయం మించిన తరువాత మద్యం వాసన లేకుండా చూశారు. ఆతర్వాత కఠినంగా పట్టణాల్లోని ప్రధాన కేంద్రాల వద్ద, రోడ్లపై వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. దీంతో పోలీస్‌శాఖ లక్ష్యం విజయవంతమైంది. డిసెంబరు 31న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 246 మంది పట్టుబడ్డారు. వీరందరినీ 2వ తేదీన కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు ప్రకటించారు.



ప్రశాంతంగా వేడుకలు సంతోషదాయకం

జిల్లాలో ఈ ఏడాది వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కావద్దని, మద్యం కారణంగా ప్రమాదాలు జరగకుండా నిరోధించాలనే లక్ష్యంతో మేం చేపట్టిన కార్యాచరణ విజయవంతం కావడం ఆనందం కలిగించింది. జిల్లాలో ఒక్క ఘటన, ఒక్క ప్రమాదమూ నమోదు కాలేదు. దీనికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. మూడురోజుల నుంచి ఈ లక్ష్యం కోసం పనిచేసిన డీఎస్పీలు, సీఐలు, పోలీసు సిబ్బందికి అభినందనలు. ఇదే క్రమశిక్షణతో యువత కుటుంబాలతో గడుపుతూ, వారి జీవిత లక్ష్యాలు సాధించాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షిస్తున్నాం.


– శరత్‌చంద్రపవార్, ఎస్పీ

కిక్కే కిక్కు!

రామగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా మద్యం ప్రియులు రూ.12 కోట్ల మద్యం లాగించేశారు. జిల్లాలో చండూరు, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ, నకిరేకల్, నాంపల్లి మొత్తం ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 155 వైన్స్‌లు ఉన్నాయి. ఈ వైన్స్‌లో డిసెంబరు 31న రూ.12.95 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. సాధారణ రోజుల్లో ప్రతీ రోజు రూ.5కోట్ల మేర మద్యం విక్రయాలు జరుగుతుండగా, డిసెంబరు 31 అదనంగా రూ.7.95కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 2022 డిసెంబరు 31న రూ.19.7కోట్లు, 2023 డిసెంబరులో రూ.16.7కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే కొంత ఆదాయం తగ్గింది.



చెర్వుగట్టును దర్శించుకున్న కలెక్టర్ దంపతులు


చెర్వుగట్టులో రామలింగేశ్వరుడి సన్నిధిలో పూజల్లో పాల్గొన్న కలెక్టర్ ఇలాత్రిపాఠి కుటుంబ సభ్యులు

నార్కట్‌పల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని కలెక్టర్ ఇలాత్రిపాఠి దంపతులు బుధవారం దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భాలయం మూలవిరాట్టు వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ కుటుంబ సభ్యులకు అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఈవో సిరికొండ నవీన్‌కుమార్ వారికి శాలువాలు కప్పి సత్కరించారు. చెర్వుగట్టు క్షేత్ర మహత్యాన్ని వారికి అర్చకులు వివరించారు. అనంతరం గుట్టపై ఇతర ఉపాలయాలను వారు దర్శించుకున్నారు. అదేవిధంగా జిల్లా సబ్ జడ్జి దీప్తి, సీనియర్ సివిల్ జడ్జి తేజ్‌కార్తీక్ సైతం చెర్వుగట్టు క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు


డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణిని సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈ నెల 31వతేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.వాణి తెలిపారు. బుధవారం నల్లగొండలో రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి ఆధ్వర్యంలో డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతం కంటే 0.02 శాతం ప్రమాదాలు తగ్గించామన్నారు. డ్రైవర్లందరికీ ఎప్పటికప్పుడు అవగాహన తరగతులు నిర్వహిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్‌పై మెళకువలు నేర్పించడం వల్లే ప్రమాదాలు నివారించగలిగామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, ఎంవీఐలు లావణ్య, కొండయ్య, మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

23వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె


చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్యతేజ్ సంఘీభాం తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, కార్యదర్శి సావిత్రి, పుష్పలత, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ములుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, ఎర్రమల్ల నాగయ్య, సాయిలు, వెంకట్, చంద్రపాక నాగరాజు, రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, చౌడోజు శ్రీధర్, సుజాత, వసంత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి బదిలీ

నల్లగొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా పంచాయతీ అధికారి మురళిబదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి పంచాయతీ అధికారి వెంకయ్య రానున్నారు.డీపీవోమురళి పనితీరుపై కొన్ని రోజులుగా కలెక్టర్ అసంపూర్తిగా ఉన్నట్టు సమాచారం. గ్రామాల్లో పర్యటించకపోవడం, అభివృద్ధి పనులను పర్యవేక్షించడం, పనిచేయని కార్యదర్శులపై చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేయడం తదితర కారణాలతో బదిలీవేటు పడినట్టు తెలుస్తోంది.





ఫుట్‌పాత్‌పైనే వ్యాపారాలు

» కొండమల్లేపల్లిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం » తరచూ రోడ్డు ప్రమాదాలు » ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



స్థానిక చౌరస్తాలో మూలమలుపు వద్ద ఏర్పాటు చేసిన దుకాణాలు

నిత్యం వాహనాల రద్దీతో బిజీగా కొండమల్లేపల్లిలో చిరు వ్యాపారులు రోడ్డు పక్కనే ఉన్న ఫుట్‌పాత్‌ను అక్రమించడంతో తీవ్ర సమస్య ఎదురవుతోంది. అంతే కాకుండా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

- (కొండమల్లేపల్లి,ఆంధ్రజ్యోతి)

కొండమల్లేపల్లిలో కోదాడ- జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారి, హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి వైపు వెళ్లే వాహనాలు కొండమల్లేపల్లి మీదుగా వెళ్లడంతో నాలుగు రోడ్ల కూడలి కావడంతో రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. అయితే హైదరాబాద్- నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ కేంద్రాన్ని ఆనుకొని దాదాపు 30 దుకాణాలు రోడ్డు ఫుట్‌పాత్‌ను అక్రమించి ఏర్పాటు చేశారు. దీంతో ఎక్కడ ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి నుంచి కొండమల్లేపల్లి సాగర్ వైపు వెళ్లే మూలమలుపు వద్ద పూల బండ్లు, కొబ్బరి బొండాలు, టిఫిన్ సెంటర్లతో పాటు దుకాణాలు ఏర్పాటు చేయడంతో సాగర్ వైపు వెళ్లే దుకాణాలు స్థానిక చౌరస్తా మూల మలుపులో వాహనాలను మలపాలంటే ఈ చిరు దుకాణాలు ఉండడం వల్ల వాహనాలు మళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ చిరు దుకాణాలు ఏర్పాటు చేసిన వారికి రాజకీయ నాయకుల అండదం డలు ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆరు నెలల క్రితం మండలంలోని గల రాముని గుండ్ల తండాకు చెందిన రమావత్ చిన్ని చౌరస్తా నుంచి నల్లగొండ రోడ్డు మూలమలుపు రోడ్డు దాటే క్రమంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించింది. ఇటీవల దేవరకొండలో జడ్చర్ల-కోదాడ ప్రధాన రహదారిపై ఉన్న పెద్ద దర్గా ఉర్సు ముగించుకొని కొంత మంది వ్యక్తులు రోడ్డు పక్కన ఆగి ఉన్న క్రమంలో ఓ డీసీఎం వాహనం అదుపు తప్పి వారిపై దూసుకెళ్లడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న చిరు దుకాణాలను తొలగించి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే నిత్యం రద్దీగా ఉండే చౌరస్తాలో పోలీసుల నిఘా లేకపోవడంతో, ఆటోలు సైతం ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తూ ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలుపుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు.



విద్యుత్ కార్యాలయం ఆనుకొని ఏర్పాటు చేసిన దుకాణాలు

ఒత్తిడితో చర్యలు తీసుకోలేకపోతున్నాం



చిరుదుకాణాలను తొలగించే క్రమంలో డివిజన్ స్థాయి నాయకులతో ఫోన్ ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. జాతీయ రహదారి అధికారులు కూడా చిరు దుకాణాలను తొల గిం చాలని మా దృష్టికి తెచ్చారు. పోలీసు బందోబస్తుతో చి రు దుకాణాల తొలగింపునకు త్వరలోనే చర్యలు తీసు కుంటాం.

- బాలరాజురెడ్డి, ఎంపీడీవో, కొండమల్లేపల్లి

దేవరకొండ ఏఎస్పీగా మౌనిక



దేవరకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): దేవరకొండ అదనపు ఎస్పీ గా మౌనిక, ఐపీఎస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మటాడారు. మొదటిసారిగా దేవరకొండ పోలీస్ సబ్‌డివిజన్‌కు ఐపీఎస్ హోదా కల్పించడంతో పాటు అధికారిని నియమించింది. దేవరకొండ డీఎస్పీగా పనిచేసిన గిరిబాబు హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి బదిలీఅయ్యారు. హైదరాబాద్ గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేసిన మౌనికను ప్రభుత్వం దేవరకొండ సబ్‌డివిజన్‌కు బదిలీ చేసింది. ఈ సందర్భంగా ఆమె ఆవిలేకరులతో మాట్లాడుతూ దేవరకొండ డివిజన్‌లో దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ పరిధిలో జాతీయ రహదారి విస్తరించి ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడుతామన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లను సందర్శించి కేసులు పెండింగ్‌లో లేకుండా చూస్తానని అన్నారు.

చింతపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

చింతపల్లి,(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ మౌనిక బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో శాంతి భద్రతల పరి రక్షణకు ప్రజ లు సహకరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాంపల్లి సీఐ నవీన్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ



భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మం డలంలోని చర్లపల్లి గ్రామానికి చేరుకొని భాగ్యమ్మ చిత్రపటం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పోకల రాజు, మాజీ సర్పంచ్ వెంకటాచారి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వివేకరెడ్డి పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి



రైస్‌మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచుతున్న నాయకులు

మిర్యాలగూడ, జనవరి1(ఆంధ్రజ్యోతి): హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యూఇయర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అసంఘటితరంగం కార్మికులకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు కోమళ్ల నర్సింహ, దోరేపల్లి శ్రీనివాస్, బాబురావు, గోవింద్ గౌడ్, సైదులు, వేణు, నరసింహ, హనుమంతరావు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ జనార్దన్‌గౌడ్, పాఠశాల యాజమాన్యం

హాలియా, జనవరి 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని హాలియా సీఐ జనార్దన్‌గౌడ్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని టైమ్ పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఎలా ఉండాలి అనేది విద్యార్థి దశ నుంచి అలవాటు చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మనుమయ కార్పెంటర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కార్పెంటర్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, సభ్యులు

హాలియా, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అనుముల మండల విశ్వకర్మ మనుమయ కార్పెంటర్ సంఘం క్యాలెండర్‌ను హాలియా మున్సి పాలిటీలోని పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సంఘం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి అధ్వర్యంలో బదవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చెన్నోజు మోహనాచారి, సొనగంటి సాగరాచారి, మేలోజు శ్రీనివాస్‌చారి, కంచోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి పోలోజు శేఖరాచారి, నాగార్జున, పరిపూర్ణాచారి, ఉపాధ్యక్షులు తాడోజు యాదగిరిచారి, బొడ్డుపల్లి సైదాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మచారి, గౌరవ సలహాదారులు పోలోజు అంజయ్యచారి, ఓరువాల లక్ష్మణాచారి యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన ట్రైకార్ చైర్మన్



బుద్ధుడి పాదాల వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ నాయకులు

నాగార్జునసాగర్, జనవరి1(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును రాష్ట్ర గిరిజన సహకార అభివృద్ధి కార్పొరేషన్ (ట్రైకార్)చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బుద్ధుడి పాదాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం బుద్ధవనంలో స్తూప వనం, జాతక వనం, ధ్యాన వనం, చరితవనం, మహాస్తూపాలను తిలకించారు. కార్యక్రమంలో ఆయన వెంట బుద్ధవనం ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కేతావత్ నాగేశ్వర్‌రావు, పాండు నాయక్, ముని ఔనాయక్, హరినాయక్, రాజు, సూరి నాయక్, లాలు నాయక్, నరేష్ నాయక్ ఉన్నారు.

కోటి ఆశలతో .. కొత్త వసంతంలోకి

● కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం



మిర్యాలగూడలో కేక్ కట్ చేస్తున్న ఐద్వా సంఘం నాయకులు

నిడమనూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి మండలంలో ప్రజలు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. కొత్త ఏడాది అన్ని రకాలుగా కలిసిరావాలని ప్రతి ఒక్కరూ కోటి ఆశలు, కొంగొత్త ఆశయాలతో కొత్త వసంతంలోకి అడుగుపెట్టారు. మంగళవారం రాత్రి నుంచి నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకల సంబరాలు అంబరాన్నంటా యి. కొత్త ఏడాది రోజున నూతన వస్త్రాలు దరించి ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కోటమైసమ్మ ఆలయం వద్ద కొత్త సంవత్సరం సందర్భంగా భక్తుల సందడి కనిపించింది. కొత్త ఏడాది కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తమ వాహనాలకు పూజలు చేయించారు. ముందస్తు చర్యల్లో భాగంగా తగిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

● దేవరకొండ, (ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలోని ఎంబీ చర్చి, తూర్పుపాలెం చర్చి, బంజారా కాలనీ, సంజయ కాలనీలోని చర్చిలలో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వేర్వేరు ప్రకటనల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం



చింతపల్లి సాయిసన్నిధిలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేస్తున్న పీఠాధిపతి శ్రీధర్‌స్వామి, మాలధారులు

చింతపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సాయిసన్నిధిలో ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహా పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, సుబ్రహ్మణ్య స్వామి, ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామికి పంచమృతాభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్కామాల ఆశ్రమ పీఠాధిపతి శ్రీధర్‌స్వామి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో కొలువుదీరిన సాయినాథుని దర్శనం చేసుకుంటే భక్తుల కోర్కేలు తీరే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. హిందు ధర్మపరిరక్షణ కోసం గోశాల ఏర్పాటు చేసి 300పై గోవులను సంరక్షించేందుకు ట్రస్టు ఛైర్మన్, సభ్యులు చేస్తున్న కృషి ఆమోఘమని ఆయన చెప్పారు. మహాపడి పూజ తిలకించేందుకు రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ, హైదరాబాద్ సాగర్ నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో రాంచరణ్‌శర్మ, ట్రస్టు ఛైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి వూరె కృష్ణయ్య, గోశాల ఇన్‌చార్జి కుంభం పుల్లారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



అయ్యప్ప విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

డిండి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ అష్టమ వార్షికోత్స వాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి నిత్యపూజలతో ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణం, విఘ్నేశ్వరపూజ, పుణ్యావచన, పూర్ణాహుతి, హరతి, మంత్ర పుష్పం, గణపతి సుబ్రహ్మ ణ్యస్వామివార్లకు అష్టోత్తర శతనామార్చన, అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, మహా అన్నదానం నిర్వహించారు. దేవాలయాన్ని విద్యు త్ దీపాలతో సర్వాంగ సుంద రంగా అలంక రించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సాయంత్రం మేళతాళాలతో అయ్యప్ప స్వామి పుర వీధుల్లో ఊరేగించారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొండమల్లేపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లిలోని హైదరాబాద్ రోడ్డులోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం గురువారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ చందునాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ విని యోగదారులు సహకరించాలని కోరారు.

(పెద్దఅడిశర్లపల్లి, ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లిలో గల 133/33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు, పుట్టంగండి, అజ్మాపురం, గుడిపల్లి కరెంట్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొ న్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

నల్లగొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించాలని క్లీన్‌హోం - గ్రీన్ హోం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం ఎన్‌జీ కళాశాలలో వాకర్స్ నడిచే రోడ్డు వెంబడి పండ్ల మొక్కలను నాటారు. ప్రతీరోజు ఐదు పండ్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకొని అందులో భాగంగా మొదటి రోజు మొక్కలు నాటినట్లు తెలిపారు. అ నిల్‌కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి చూపాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్



రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, తిప్పన విజయసింహారెడ్డి, తదితరులు

మిర్యాలగూడ, జనవరి1(ఆంధ్రజ్యోతి): రెడ్డి సంక్షేమ సంఘం పేద, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి రెడ్డి సంక్షేమ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై దరారాబాద్‌లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించి అందులో 15 శాతం ఇతర కులాల విద్యార్థులు రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న భవనం అందరికీ దిక్సూచిగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు శాగా జయలక్ష్మి జలందర్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల మధుసూదన్‌రెడ్డి, పాప చెన్నారెడ్డి, పాశం నర్సింహ రెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, ఎర్ర మాద వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పులిమేడు ఆశ్రమంలో ఎమ్మెల్యే పూజలు

రెడ్డి కాలనీలోని పులిమేడు ఆశ్రమంలో అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి చిలుకూరు బాలు, పులిమేడు ఆశ్రమ ప్రధాన గురుస్వామి శేఖర్ రెడ్డి, నాయకులు గోదాల జానకీరాంరెడ్డి, లక్ష్మణ్, యాదిరెడ్డి, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాసరావు, రామారావు, రాజా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు బుధవారం కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, ఉపాధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, నాయకులు గోపిశెట్టి ఆంజనేయులు, రాములు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేశారు.

అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



సమృద్ధి జీవన ప్రార్థన మందిరంలో కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జనవరి1 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆకాక్షించారు. నూతన సంవ త్సర వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని శ్రీరాంపల్లి సమృద్ధి జీవన ప్రార్థన మందిరంలో కేక్‌ను కట్ చేసి పంపిణి చేసి మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఫాదర్ శ్యాంబాబు ఎమ్మెల్సీ కోటిరెడ్డి శాలు వాతో సన్మానించారు. కార్యక్రమంలో శాగం శంకర్‌రెడ్డి, మద్దెల డేవిడ్, యడవెల్లి గురవయ్య, ఎలియాస్, దయానంద్, జోష్, సావిత్రమ్మ, నరేష్ పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

చింతపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్‌లో సంతోషిమాతా ఆలయ 12వ వార్షి కోత్స వం కమిటీ ఛైర్మన్ వూరె శ్రీదేవి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అమ్మ వారికి పాలాభిషేకంతో పాటు సహస్రనామావళి పూజలు చేశారు అనంతరం దుర్గాహోమం భక్తి శ్రద్ధలతో చేశారు. గోపాల స్వామి ఛైర్మన్ అంగిరేకుల గోపాల్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

చింతపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చింతపల్లి ఎస్ఐ యదయ్య తెలిపిన వివ రాల ప్రకారం... మండలంలోని పోలేపల్లిరాంనగర్ గ్రామానికి చెందిన సపా వట్ గ్యాని మండల కేంద్రంలోని కాటన్ మిల్లులో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. డిసెంబరు 30న పని ముగించుకొని తిరిగి బైక్‌పై ఇంటికి బయల్దేరాడు. ఈ క్రమంలో చింతపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. స్థానికులు గమనించి దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్త హైదరాబాద్ నవీన ఆస్పత్రికి తరలించారు. భార్య సఫావట్ సోని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రిక్కల వాసుదేవరెడ్డి మృతికి సంతాపం

హాలియా, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన రైతు నాయకుడు రిక్కల వాసుదేవరెడ్డి బుధ వారం మృతి చెందారు. దీంతో హాలియాలో వాసుదేవరెడ్డి నివా సంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంక టరెడ్డి, బెడుతూరి వెంకటరెడ్డి, మల్లారెడ్డి, కుంటిగొర్ల రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.